
పెన్ పవర్
ప్రకాశం



# నిండుగా నీళ్ళున్నా... గ్రామాలకు అందని దీన స్థితి

## నీటి సరఫరా లేని బాధలే ఎక్కువ సీపీఐ ఆరోపణ






**పుల్లల చెరువు పెన్ పవర్ జూన్ 8**

మండలంలోని ముటుకుల సమ్మర్ స్టోరేజ్ ప్రాజెక్టులో నిండుగా నీరు ఉన్నా, అది ప్రజలకు ఉపయోగపడకపోవడాన్ని సీపీఐ తీవ్రంగా విమర్శించింది. ఆదివారం సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య నేతృత్వంలో పార్టీ బృందం ప్రాజెక్టును సందర్శించింది. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గతంలో కోట్ల రూపాయలు వెచ్చించి ఈ ప్రాజెక్టును నిర్మించిందని, కానీ ఇప్పటివరకు పట్టుమని పది గ్రామాలకైనా సరైన నీటి సరఫరా జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు మార్చడమే తప్ప, ప్రజలకు సాగర్ జలాలు అందడం లేదని విమర్శించారు. వేసవికాలంలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసే శ్రద్ధను ఈ సమ్మర్ స్టోరేజ్ ప్రాజెక్టుపై చూపితే, నీటి కొరతకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామంటూ చెప్పే మాటలకే పరిమితమై, నీటి సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమయ్యారని రామయ్య మండిపడ్డారు. పుల్లలచెరువు మండల సీపీఐ కార్యదర్శి జి. గురునాధం మాట్లాడుతూ, చెరువు చుట్టుపక్కల ఉన్న కంపచెట్లను తొలగించకపోవడం, ఫిల్టర్లు సరిగా పనిచేయకపోవడం, గ్రామాల్లోని ఓవరహెడ్ ట్యాంకులను శుభ్రంగా నిర్వహించకపోవడం వంటి కారణాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఆర్‌డబ్ల్యాఎస్ అధికారులను సమన్వయపరచి, సమ్మర్ స్టోరేజ్ పరిధిలో మరమ్మతులు చేపట్టి, పైప్ లైన్లు పునర్విచారణ చేసి సాగర్ జలాలను అన్ని గ్రామాలకు అందేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. గతంలో జిల్లా కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్, ప్రజాప్రతినిధులు ప్రాజెక్టును సందర్శించినా, సమస్య పరిష్కారంలో చొరవ చూపలేదని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ యర్రగొండపాలెం మండల కార్యదర్శి మన్నే సాంబశివరావు, సహాయ కార్యదర్శి వై. వెంకట శివయ్య, పుల్లలచెరువు సీపీఐ మండల సహాయ కార్యదర్శి గుంటూరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని తీగల వలయంలో చిక్కుకుపోయిన విద్యుత్ స్తంభం, ట్రాన్స్ఫార్మర్

**విద్యుత్ స్తంభం రూపురేఖలను మార్చేసిన పచ్చని తీగలు.**
**విద్యుత్ సరఫరా అంతరాయం కలిగిస్తున్న తీగలు**
**స్తంభానికి చుట్టుకున్న తీగలను తొలగించిన విద్యుత్ సిబ్బంది.**







**కొమరోలు పెన్ పవర్ జూన్ 8**

నేలపై పెరిగిన చెట్ల తీగలు సమీపంలోని విద్యుత్ స్తంభానికి స్తంభం కనిపించని విధంగా చుట్టుకుని చూపరులకు పచ్చని తీగల స్తంభం వలె కనిపించిన అందమైన ఆకర్షణీయమైన దృశ్యం కొమరోలు లోని నాలుగో అంగన్వాడి కేంద్రం ఎదురుగా దర్శనమిస్తున్నది. కొమరోలు లోని బ్రాహ్మణ వీధికి వెళ్లే రోడ్డులో నాలుగవ నెంబరు అంగన్వాడీ కేంద్రం ఎదురుగా దిమ్మెపై విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేశారు. ట్రాన్స్ఫారం పక్కనే విద్యుత్ స్తంభాలు ఉన్నాయి .అయితే ఇటీవల కురిసిన వర్షాలకు నేలపై ఉన్న చెట్టు తీగలు ఏపుగా పెరిగి సమీపంలోని ట్రాన్స్ఫార్మర్ దిమ్మెకు, అలాగే విద్యుత్ స్తంభాలకు అల్లుకొని మెల్ల మెల్లగా ఎగబ్రాకాయి. దీనితో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్, విద్యుత్ స్తంభాలు, వీధిలైట్లు తీగల వలయంలో చిక్కుకుపోయాయి. దీనితో విద్యుత్ స్తంభం, విద్యుత్ స్తంభానికి అమర్చిన వీధిలైటు తన రూపురేఖలను కోల్పోయి పచ్చదనాన్ని నింపుకొని తీగల స్తంభంగా, తీగల వీధిలైటుగా మారి ఆకర్షణీయంగా మారిపోయాయి. అయితే చూసేవారికి ఈ అపురూప దృశ్యం ఆకర్షియంగా కనిపిస్తున్నప్పటికీ ఆ దృశ్యం వెనుక అసౌకర్యాలు కూడా ఉన్నదని గుర్తించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది . విద్యుత్ స్తంభానికి ఎగబ్రాకి అల్లుకుపోయిన పచ్చని తీగలు విద్యుత్ తీగలకు కూడా అల్లుకుపోతే విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే అవకాశం కూడా ఉన్నదని గ్రహించిన విద్యుత్ శాఖ కొమరోలు పట్టణ ఏ ఎల్ ఎం మాల్యాద్రి ,గ్రామ సచివాలయాల ఎనర్జీ అసిస్టెంట్లు నూర్ అహ్మద్, సుబ్బరాయుడు సత్వర చర్యలు తీసుకొని విద్యుత్ సరఫరాను నిలిపి వేయించి పొడవైన నిచ్చెన సహాయంతో విద్యుత్ స్తంభానికి విద్యుత్ ట్రాన్స్ఫర్ కు చుట్టుకుపోయిన పచ్చని తీగలను దాదాపు గంటసేపు శ్రమించి అతి కష్టం మీద తీగలను తొలగించారు. దీనితో విద్యుత్ స్తంభం, వీధిలైటు తన సహజ రూపాన్ని ప్రదర్శించింది. ప్రజలు కూడా విద్యుత్ స్తంభాలకు, ట్రాన్స్ఫార్మర్లను పచ్చని తీగలు అల్లుకుపోయిన సంఘటనలను వెంటనే తమకు తెలియజేసి విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చేసేందుకు సహకరించాలని విద్యుత్ శాఖ సిబ్బంది విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే విద్యుత్ తీగలు తెగిపడటం, విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా మారటం తదితర సంఘటనలను కూడా తమకు సకాలంలో తెలియజేసి సహకరించాలని విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది కోరుతున్నారు.

# మహిళాభివృద్ధి తెలుగు దేశ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

## మార్కాపురం ఎమ్మెల్యే నారాయణరెడ్డి స్పష్టం

**పొది లి, పెన్ పవర్, జూన్ 8**

మహిళాభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం గట్టి కృషి చేస్తుందని మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చెప్పారు. ఆదివారం నాడు పొదిలి పట్టణంలోని వెలుగు కార్యాలయం వద్ద జరిగిన పొదిలి, కొనకలమిట్ల మండలాల వెలుగు సిబ్బంది, వి ఏ ఓ లు, తెలుగుదేశం నాయకుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారిక అభివృద్ధి కోసం రాష్ట్రంలోని చంద్రబాబు నాయుడు నేతృత్వంలో గల ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా అధికారులు కూడా మహిళాభివృద్ధి కోసం కృషి చేయాలని ఆయన సూచించారు కొనకనమిట్ల మండలంలో మూడువేల ఎకరాలలో 1500 కోట్ల రూపాయలతో రిలయన్స్ బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నామని, తద్వారా ప్రతి ఏటా రైతులకు ఎకరాకు 30 వేల రూపాయలు, అసైన్మెంట్ భూములకు 15 వేల రూపాయలు లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే నారాయణరెడ్డి చెప్పారు ఇదే తరహా పరిశ్రమను పొదిలి మండలంలో కూడా ఏర్పాటు చేసేందుకు గట్టి ప్రయత్నాలు ప్రారంభిస్తున్నానని, ఇందు వల్ల నిరుద్యోగ సమస్య కూడా తీరుతుందని ఆయన





చెప్పారు అనంతరం వి ఏ ఓ లు ఎమ్మెల్యే నారాయణరెడ్డిని ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది, దేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆనం వెంకట రెడ్డి విగ్రహ పునః ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి







**కందుకూరు పెన్ పవర్, జూన్ 8**

నెల్లూరు రామలింగాపురం సర్కిల్ లో దివంగత నేత ఆనం వెంకటరెడ్డి విగ్రహ పున ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఆనం రామ నారాయణ రెడ్డి, పొంగూరు నారాయణ, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహచర శాసనసభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓటమి ఎరుగని రాజకీయ దురంధరుడు నిరంతరం ప్రజల కోసం పనిచేసిన నాయకుడు ఆనం వెంకట రెడ్డి అని నెల్లూరు జిల్లా రాజకీయాల్లో, అభివృద్ధిలో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్నారని రాష్ట్ర హోం మంత్రిగా, జల వనరుల శాఖ మంత్రిగా వెంకట రెడ్డి సేవలను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు కొనియాడారు.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి





**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 8**

రాచర్ల మండలం యడవల్లి గ్రామంలో 24 సంవత్సరాల తర్వాత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు వైసీపీ నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా గ్రామోత్సవానికి హాజరయ్యారు. కుటుంబ సమేతంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దర్శించుకున్న ఆయన అర్చకులు నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. తర్వాత ఆలయ కమిటీ సభ్యులు ప్రవీణ్ కుమార్ రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యంపదిలం



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 8**

శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో చదవటం మాకిష్టం అనే కార్యక్రమం, ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు డాక్టర్ కృష్ణయ్య పాల్గొని విద్యార్థిని విద్యార్థులతో యోగా సాధన చేయించారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాతో ఆరోగ్యం పదిలం అని వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ యోగాను జీవితంలో ఒక భాగంగా తీసుకోవాలని కోరారు. యోగా వల్ల మనిషికి సంపూర్ణ ఆరోగ్యం చక్కటి సృజనాత్మకమైన ఆలోచనలుకలిగి రోగ నిరోధక శక్తి మెరుగై నిద్ర ప్రశాంత మనసు చక్కటి శరీరా అకృతి యోగా ద్వారా చేకూరుతుందన్నారు. గిద్దలూరు శాఖా గ్రంథాలయంనకు పిల్లలు ఆడుకునేందుకు స్కిప్పింగ్ తాడు ఆట ఆడే ఆట వస్తువులను యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ సభ్యుడు దామిరెడ్డి నరేంద్ర రెడ్డిబహుకరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు యన్. ప్రసన్న కుమారి గ్రంథాలయం అభివృద్ధి కమిటి అధ్యక్షులు బి రామిరెడ్డి గ్రంథాలయం అభివృద్ధి కమిటి కార్యదర్శి ఎస్ డి ఫరూఖ్ యువ ప్రగతి పథం సభ్యులు డి నరేంద్ర రెడ్డి సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

### పొదిలిలో తెలుగు మహిళల ఆందోళన

**పొదిలి, పెన్ పవర్, జూన్ 8**

అమరావతి మహిళా రైతులను కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని ఆదివారం నాడు పొదిలిలో తెలుగు మహిళలు ఆందోళన జరిపారు పట్టణంలోని గృహ నిర్మాణ శాఖ కార్యాలయం వద్ద నుండి మహిళలు ప్రదర్శనగా వెళ్లి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా తెలుగు మహిళలు మాట్లాడుతూ ఇటీవల సాక్షి ఛానల్లో అమరావతి మహిళలను వేశ్యలని అనుచిత వ్యాఖ్యలు చేసి, అక్కడి మహిళలను కించపరిచే విధంగా మాట్లాడిన సాక్షి రిపోర్టర్లు కే శ్రీనివాసరావు, కృష్ణంరాజులపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని, మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడిన వారిని చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఆంధ్ర రాజధాని అమరావతి కోసం తమ సొంత భూములను ఇచ్చి ఆస్తులను కోల్పోయిన మహిళల పట్ల అటువంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం అత్యంత సిగ్గుచేటని వారు ఆక్షేపించారు ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు.



## బక్రీద్ పండుగ వేడుకలకు విందు ఏర్పాటు చేసిన షేక్ బడే నాయబ్ రసూల్



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 8**

బక్రీద్ పండుగ వేడుకలను పురస్కరించుకొని కోవిలంపాడు గ్రామంలో పండుగ కార్యక్రమంలో భాగంగా ఈరోజు కోవిలంపాడు పంచాయితీ ప్రముఖుడు చంద్రశేఖరపురం మండల టిడిపి మైనార్టీ నాయకులు షేక్ బడే నాయబ్ రసూల్ (చంద్రాపూర్, మహారాష్ట్ర) పలువురు గ్రామస్తులకు, బంధుమిత్రులకు సమూహ విందు ఏర్పాటు చేశారు. వివిధ రకాల రుచికరమైన వంటకాలు అందుబాటులో ఉండగా విందు కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు అందరూ సంతోషంగా ఆనందంగా పండుగను జరుపుకున్నారు ఈ విందు ద్వారా స్నేహ సంబంధాలు బలపడినట్లు పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా బడే నాయబ్ రసూల్ మాట్లాడుతూ పండుగ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావటం నాకు సంతోషానిచ్చిందని అన్నారు సమాజంలో సానుకూలత మరియు సోదరభావాన్ని పెంపొందించుకోవడానికి అందరం ఐక్యతగా ఇలాంటి వేడుకలు దోహదపడతాయని తెలిపారు అందరం కలిసికట్టుగా అన్ని పండుగల వేడుకలను ఐక్యమత్యంతో జరుపుకుందామని తెలిపారు ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు బడే నాయిబ్ రసూల్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు అమడసాని బాలకేశవరెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు దొనపాటి మోహన్ రెడ్డి, తవ్వ తిరుపతయ్య, లక్ష్మీనారాయణ, రుసుం నాగూర్, నాయుడు వెంకటనారాయణ, గోను వెంగల్ రెడ్డి పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏపీ ఈఏపీ సెట్ ఫలితాలలో ఆక్స్ ఫర్డ్ విద్యార్థులకు ర్యాంకుల వర్షం





**కందుకూరు పెన్ పవర్, జూన్ 8:**

ఆదివారం విడుదలైన ఏపీ ఈఏపీ సెట్ ఫలితాలలో కందుకూరు బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు జిల్లాలోనే అత్యుత్తమ రాష్ట్రస్తాయి ర్యాంకులతో ప్రథమంగా నిలిచి సత్తా చాటారు అని ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థలు చైర్మన్ ఉన్నం భాస్కరరావు తెలిపారు. విష్ణు ప్రియ (238),జబీర్ సుల్తాన్ (812), ఇందు ప్రియ(1424), హర్షిత (1508), సిద్దార్థ (3616) షబానా కౌసర్ (4520),జాహ్నవి (4734)మోహన్ రెడ్డి (4862), మృదుల శ్రీ (5580),చక్రధర్ (6050),అభిరామ్ (6661), భద్ర గిరీష్ (6874),హేమశ్రీ (6881) నవదీప్ (7597), జస్విన్ (7655), నాగ మణిదీప్ (8264), ఇసా (8975), రుఖియా– బైపిసి (9169) నమ్రత ఇరుపని (9259) ర్యాంకులు సాధించారని తెలిపారు. ఇంతటి అసాధారణ ఫలితాలు సాధించటమే కాకుండా..అత్యధిక విద్యార్థులు ఏపీ ఈఏపీ సెట్ ఫలితాలలో క్వాలిఫై అయ్యారు.ఇంతటి అత్యుత్తమమైన ర్యాంకులు సాధించిన బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యార్థినీ,విద్యార్థులను కృషి చేసిన ఉపాధ్యాయులను విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు,బి.నరేంద్ర బాబు లు ప్రత్యేకంగా అభినందించారు.

## స్వర్ణాంధ్ర 2047 ముఖ్యమంత్రి లాంచింగ్ ప్రోగ్రాంలో అధికారులు అందరూ పాల్గొనాలి

### మండల పరిధిలోని అధికారులకు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి ఆదేశాలు



**కొమరోలు పెన్ పవర్ జూన్ 8**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 9వ తేదీ సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు అమరావతి సచివాలయం లో స్వర్ణాంధ్ర 2047 లాంచింగ్ కార్యక్రమం నిర్వహించనున్నారని కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి తెలిపారు. గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, గిద్దలూరు నియోజకవర్గం ప్రత్యేక అధికారి అధ్యక్షతన గిద్దలూరు నగర పంచాయతీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లాంచింగ్ కార్యక్రమం అధికారులు ఏర్పాటు చేయనున్నారని ఆయన తెలిపారు. అందువల్ల కొమరోలు మండలంలో ని అధికారులు అందరూ స్వర్ణాంధ్ర 2047 లాంచింగ్ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

## భైరవకోనలో అన్నదాన సత్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఉగ్ర



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 8**

చంద్రశేఖరపురం మండలంలోని ప్రముఖ పర్యాటక క్షేత్రమైన భైరవకోనలో భైరవకోన ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ ముప్పాళ్ళ వెంకట నరసరాజు ఆధ్వర్యంలో నిర్మించబడిన నూతన భైరవేశ్వర స్వామి అన్నదాన సత్రా న్ని ఆదివారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భైరవకోనకు వచ్చేటటువంటి భక్తులకు యాత్రికులకు ఉచితంగా అన్నదానం చేయడం చాలా అభినందనీయమని ఆయన దాతలను అభినందించారు ఈ కార్యక్రమంలో దాతలు ముప్పాళ్ళ వెంకట నరసరాజు ఏ కొత్తపల్లి సర్పంచ్ ముప్పాళ్ళ శ్యామలమ్మ ఏ కొత్తపల్లి గ్రామ టిడిపి నాయకులు వెంకట్ రాజు అంబవరం సర్పంచ్ కొండూరు కొండయ్య మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, గొర్రెల సహకార సంఘం జిల్లా అధ్యక్షులు తోడేటి గోపి, క్లస్టర్ ఇంచార్జి నాగిశెట్టి చినమాలకొండయ్య, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం

# ముఖ్యమంత్రి ఆశయం

### - మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి







**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ జూన్ 07**

నూతన సాంకేతికత, వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా రైతులకు సమయాన్ని, తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించేలా రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. ఆదివారం కొండపి నియోజకవర్గం, టంగుటూరు మండలం, సూరారెడ్డిపాలెంలో రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను మరియు 80 శాతం సబ్సిడీతో కిసాన్ డ్రోగో డ్రోన్ ను, సబ్సిడీతో విత్తనాలను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి , ఎపి మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి డా. శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. రూ.100 కోట్లతో రాష్ట్రంలోని రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలను పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లా లో 3.98 కోట్ల రూపాయలతో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు అందించడం జరుగుచున్నదన్నారు. 2014-19 టీడీపీ హయాంలో 50 శాతం సబ్సిడీతో రైతులకు ట్రాక్టర్లు, యంత్ర పరికరాలను, 90 శాతం సబ్సిడీతో డ్రిప్పు పరికరాలను అందచేయడం జరిగిందన్నారు. 1994 %--% 2000 మద్య కాలంలోనే నారా చంద్రబాబు నాయుడు కుప్పంలో ఇజ్రాయెల్ టెక్నాలజీతో బిందు సేద్యాన్ని ప్రోత్సహించారన్నారు. రైతు బావుంటేనే దేశం బాగుంటుందన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు. నూతన సాంకేతికత, వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా రైతులకు సమయాన్ని, తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించేలా రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అందులో భాగంగానే ఈ రోజు సురారెడ్డి పాలెంలో 80 శాతం సబ్సిడీతో కిసాన్ డ్రోన్ ను పంపిణీ చేయడం జరిగిందన్నారు. డ్రోన్ టెక్నాలజీతో రైతులకు అండగా నిలవాలని, వ్యవసాయాన్ని సులువుగా, లాభదాయకంగా మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం రైతులను ప్రోత్సహించడం జరుగుచున్నదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 800 గ్రామ స్థాయి కిసాన్ సమైక్యలను ఏర్పాటుచేసి రైతులకు డ్రోన్స్ అందించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. గ్రామంలో త్రాగునీటి సమస్య ఉందని, అలాగే రామాలయం నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు మంత్రి దృష్టికి తీసుకురాగా, మంత్రి స్పందిస్తూ 450 కోట్ల రూపాయలతో రామతీర్థం రిజర్వాయర్ నుండి ఈ ప్రాంత గ్రామాలకు త్రాగునీటిని అందించేలా ప్రతిపాదనలు పంపడం జరిగిందని, ఈ లోపు ఫిల్టర్స్ ఏర్పాటు చేసి చెరువు నుండి సురక్షిత త్రాగునీరు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. అలాగే రామాలయం నిర్మాణానికి కూడా ప్రతిపాదనలు పంపడం జరిగిందని మంత్రి తెలపడం జరిగింది. పోలవరం పూర్తి చేసి రాష్టాన్ని సస్యశ్యామలం చేస్తామని, గత ప్రభుత్వం వెలుగొండ పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేసి జిల్లా ప్రజలను మోసం చేశారని, కూటమి ప్రభుత్వమే వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తుందని మంత్రి తెలిపారు. పొగాకు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. హామీల్లో భాగంగా పింఛన్ ను పెంచి ప్రతి నెలా ఒకటవ తేదీనే అందచేయడం జరుగుచున్నదని, అలాగే ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస రావు, సర్పంచ్ శైలజ, మండల వ్యవసాయ శాఖ అధికారులు, మండల ప్రజాప్రతినిధులు, రైతు లబ్ధిదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంసెట్లో స్టేట్ 10వ ర్యాంకు సాధించిన బద్రిరాజు ప్రీతం



**కందుకూరు పెన్ పవర్,జూన్ 8**

కందుకూరు పట్టణానికి చెందిన భద్రిరాజు వెంకట మణి ప్రీతమ్ కు ఆదివారం విడుదల చేసిన ఎంసెట్ ఫలితాల్లో స్టేట్ 10వ ర్యాంకు సాధించాడు. ప్రీతమ్ తల్లి తండ్రులు ఇద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులు. భద్రిరాజు నారాయణ మూర్తి గుడ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడు, రజని ముండ్లమూరివారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్రం లో ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. ప్రీతమ్ తాత కీ.శే. భద్రిరాజు లక్ష్మీ నరసింహారావు కూడా టీచర్ గా అందరికి సూపరిచితులు. తమ కుమారుడికి 10వ ర్యాంకు రావడం పట్ల ప్రీతమ్ తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వారి బంధువులు స్నేహితులు, వారితోపాటు ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం మీడియా చైర్మెన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, మంచిరాజు మురళీమోహన్, గాయత్రి రామకృష్ణ, శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు, బి వి ఎల్ మూర్తి బంధుమిత్రులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీగిరిలో వైభవంగా శ్రీవారి కళ్యాణోత్సవం

- వేడుకగా శ్రీవారి తిరు వీధి ఉత్సవం
- కోలాట ప్రదర్శనతో ఆకట్టుకున్న వాసవీ కోలాట భజన మండలి
- ముగిసిన శ్రీగిరి బ్రహ్మోత్సవాలు







**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 08**

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం వైఖానస ఆగమ పండితులు పరాంకుశం సీతారామాచార్యులు బృందం మరియు శ్రీగిరి దేవస్థానం అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీవారి కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా కమనీయంగా రమణీయంగా నేత్రపర్వంగా నిర్వహించారు, దంపతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం శ్రీవారి తిరు వీధి ఉత్సవం శోభాయమానంగా నిర్వహించారు. టి టి డి దాస సాహిత్య ప్రాజెక్ట్ వాసవీ భజన మండలి కళాకారులు కోలాట ప్రదర్శనతో భక్తులను అలరించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి కార్య నిర్వహణ ధర్మకర్త సీ వి రామకృష్ణారావు ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు ఆలూరు లక్ష్మీ కుమారి, శ్రీగిరి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్ ఆలూరు జై శంకర్ తదితరులు పర్యవేక్షించారు, శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ నెల 4 వ తేదీన అంకురార్పణతో త్రయాహ్నిక దీక్షతో ప్రారంభమైన శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ఆదివారం రాత్రితో వైభవంగా ముగిసాయి.

## సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**సిపిఐ మండల కార్యదర్శి యస్ కె వై పెద్ద మస్తాన్**



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 8**

సిపిఐ జిల్లా మహాసభలను విజయవంతం నిర్వహించేందుకు అందరూ కృషి చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యస్ కె వై పెద్ద మస్తాన్ సిపిఐ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఆదివారం మండలంలో నల్లమడుగల గ్రామంలోని ఎస్ టి కాలనీలో సియస్ పురం మండలకార్యదర్శి యస్.కె.వై పెద్ద మస్తాన్, సహాయ కార్యదర్శి యస్ కె మౌలాలి ఆధ్వరంలో శాఖ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ కార్మికసఘం జిల్లా అధ్యక్షులు యస్ డి మౌలాలి నియెజకవర్గం సహాయకార్యదర్శి వజ్ర లా సూబ్బారావు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా మహాసభలు జూన్ 21,22 తేదీలలో దర్శిలో జరుగుతున్నాయని మరియు ఆగష్టు 23,24,25 తేదీలలో రాష్ట్ర మహాసభలు ఒంగోలులో జరుగుతున్నాయని ఈ మహాసభలు లకు నియోజకవర్గం నుండి పార్టీ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు ఆధిక సంఖ్యలో పాల్గొని 23న ర్యాలీ నిర్వహించి బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు పార్టీ సిద్ధాంతాలు ప్రజల సమస్యలపై చర్చించి కార్యాచరణ రూపొందించేందుకు ఈ మహాసభలు ఎంతో కీలకమని పేర్కొన్నారు ప్రతి కార్యకర్త కూడా మహాసభల విజయానికి తన వంతు పాత్ర పోషించాలని కార్యకర్తలను కోరారు సమాజ మార్పుకు సిపిఐ పునాదిగా నిలుస్తుందని ఈ మహాసభలు ఆ దిశగా ఒక కీలక మహిళ నిలవాలని అభిప్రాయపడ్డారు.

## మాగంటి గోపినాథ్ అకాలమరణం బాధాకరం...కదిరి పార్థసారథి

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 8**

హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాలమరణం బాధాకరమని కదిరి పార్థసారథి అన్నారు. గోపినాథ్ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు.తన చిరకాల మిత్రుడు మృతి చెందడం బాధాకరమని అన్నారు.ఎప్పుడూ కలుసుకున్న ఆప్యాయంగా మాట్లాడేవారని అన్నారు. గోపీనాథ్ కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను.



## ఏలూరి మెగా ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన

### వైద్య శిబిరానికి 380మంది హాజరు

### శస్త్ర చికిత్సకు 155 మందికి రిఫర్

### ప్రజాసేవలో ఎమ్మెల్యే ఏలూరికి సాటి లేరు: వక్తలు





**రిపోర్టర్ మార్టూరు, పెన్ పవర్ జూన్ 07**

ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఆదివారం చిన్నగంజాం జిల్లా పరిషత్ హై స్కూల్ లో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఉదయం ఏడు గంటలను మధ్యాహ్నం రెండు గంటల వరకు వైద్య శిబిరం కొనసాగింది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు మహిళలకు పురుషులకు వేరువేరుగా ప్రత్యేక ఓపికౌంటర్లు ఏర్పాటు చేశారు. ఈ క్యాంపుకు హాజరైన వారికి పురుషులకు మహిళలకు వేర్వేరుగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. క్యాంపుకు హాజరైన వారికి ప్రత్యేక వైద్య బృందం రక్త, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు.ఈ వైద్య శిబిరానికి 380మంది హాజరు కాగా 155 మందిని శస్త్ర చికిత్సకు వైద్యులు రిఫర్ చేశారు. తొలుత స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి, ఏలూరి నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రజలందరికీ సేవలందించడంలో ఎమ్మెల్యే ఏలూరికి సాటి లేరన్నారు. ప్రజాఆరోగ్యం పట్ల ఒక బాధ్యతగా నెలనెలా నిరంతరం ఎమ్మెల్యే ఏలూరి కంటి వైద్య శిబిరాలు మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ ప్రజల అభిమానాన్ని చురుగొన్నారన్నారు. మచ్చలేని నాయకుడిగా సేవే పరమావధిగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. వైద్య శిబిరాలను ఎన్నికల వరకే కాకుండా నిరంతరం కొనసాగించడంలో ఏలూరికి సాటిలేరన్నారు.



సమాజం పట్ల బాధ్యతగా సేవా కార్యక్రమాలు కొనసాగించడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరికి కంటి వైద్య శిబిరం ద్వారా సేవలందిస్తూ కంటి వెలుగు ప్రదాతగా ఎమ్మెల్యే ఏలూరి నిలిచాడన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నగంజాం మండలం మండల పార్టీ అధ్యక్షుడు పొద వీరయ్య ,అజాద్, ఆసోది సుబ్బారెడ్డి,యార్లగడ్డ లక్ష్మి, చెరుకూరి రాఘవయ్య, బత్తుల శ్రీనివాసరావు, చిన్నగంజాం గ్రామ సర్పంచ్ చిన్న, నాయకులు బ్రహ్మానంద రెడ్డి, శ్రీహరి, రమణారెడ్డి, రామసుబ్బారావు,వాటుపల్లి ఏడుకొండలు, కోకి భాస్కర్ రెడ్డి,రామాంజనేయులు, ఉదయ భాస్కర్ రెడ్డి, విష్ణు, సంధ్య, నాగరాజు, శ్యామ్, సతీష్, పిచ్చయ్య, వెంకటేశ్వర్లు, బెల్లంకొండ రమేష్, గడ్డం కోటయ్య, బాలరాజు,వడ్లమూడి సత్యం, శ్రీను, జయరామయ్య, శ్రీనివాసరావు, పర్వత రెడ్డి సత్యంలు పాల్గొన్నారు.

# గుడివాడ ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తాం

– ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..!

ఎమ్మెల్యే రాము సూచనలతో....ప్రతిపాదనలు రూపొందించిన అధికారులు.

సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థాయికి వెళ్లి నిధులు సాధించుకోస్తా – వెనిగండ్ల

గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి....చిన్న,చిన్న సమస్యలు పెద్దవిగా మారి ప్రజలు కష్టపడుతున్నారు.

విద్యుత్ అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే రాము...





**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, మచిలీపట్నం,జూన్ 08:**
గుడివాడ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. చిన్న చిన్న విద్యుత్ సమస్యలను కూడా పరిష్కరించని గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అవి పెద్దవిగా మారి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. గుడివాడ ఏలూరు రోడ్డులోని ప్రజావేదిక కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే రాము ఆదివారం సమావేశం అయ్యారు. గత సమావేశంలో ఎమ్మెల్యే రాము చేసిన సూచనల మేరకు సిద్ధం చేసిన ప్రతిపాదనల నివేదికలను అధికారులు ఆయనకు అందచేశారు. అధికారులు రూపొందించిన ప్రతిపాదనల వివరాలను వర్క్ ల వారీగా ఎమ్మెల్యే రాము అడిగి తెలుసుకున్నారు.ఉన్నత స్థాయికి వెళ్లి నిధులు సాధించుకోచ్చి సమస్యలు పరిష్కరిస్తానని, ఈలోపు నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రజలు ఇబ్బంది పడకుండా తాత్కాలిక చర్యలను తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే రాము సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ... ప్రజలకు మంచి చేయడమే సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వా లక్ష్యమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య విధానాలతో గుడివాడలో నాశన మేన వ్యవస్థలో విద్యుత్ శాఖ కూడా ఉందన్నారు. నాడు వారు చేసిన తప్పులకు ప్రజలు కష్టాలు పడుతున్నారని ఎమ్మెల్యే రాము ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఈ మేరకు విద్యుత్ అధికారులతో సమావేశాలు నిర్వహించి ప్రతిపాదనలు రూపొందించామని ఎమ్మెల్యే రాము చెప్పారు. గుడివాడ టిడ్కో కాలనీ నుండి గుడ్లవల్లేరు మండలం కౌతవరం సబ్ స్టేషన్ వరకు 13 కిలోమీటర్ల మేర రూ.2.20 కోట్లతో 33కె.వి నూతన విద్యుత్ లైన్ నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని తెలిపారు. నందివాడ మండలంలో ప్రత్యేక పరిస్థితుల వల్ల అక్కడి గ్రామాల్లో అధికంగా విద్యుత్ సమస్యలు నెలకొన్నాయన్నారు. నందివాడ నుండి పెదవీరివాడ వరకు 10 కిలోమీటర్ల మేర నూతన 33 కె.వి విద్యుత్ లైన్ నిర్మాణానికి రూ.1.50కోట్లు.....పుట్టగుంట – నందివాడ మధ్య పది కిలోమీటర్ల మేర 33 కె.వీ లైన్ల నిర్మాణానికి రూ.1.50 కోట్లు..... పోలుకొండ పరిసర ప్రాంతాల్లో 11 కె.వి లైన్ల మరమ్మత్తులు,నూతన ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటు, సబ్ స్టేషన్లలో బ్రేకర్ల ఏర్పాటుకు కోటి రూపాయలతో ప్రతిపాదన రూపొందించినట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. గుడివాడ పట్టణ వ్యాప్తంగా ప్రజలకు అవసరమైన ప్రాంతాల్లో నూతన ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటు, విద్యుత్ లైన్ల మరమ్మతులకు కోటి రూపాయలతో ప్రతిపాదనలు రూపొందించామన్నారు. గుడ్లవల్లేరు మండలం అంగలూరు, డోకిపర్రు గ్రామాల పరిధిలో ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటు మరియు, సబ్ స్టేషన్లలో బ్రేకర్ల ఏర్పాటుకు 20 లక్షలతో ఇప్పటికే ప్రతిపాదనలను పంపినట్లు ఎమ్మెల్యే రాము తెలియచేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి రాజీ లేకుండా పని చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఏడీలు మాణిక్యవర్మ, కిరణ్, డి.ఈ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# దేవతల రాజధానిని వేశ్యతో పొల్చుతారా..?

పైశాచిక సైకోలకు వేదిక భారతీ మీడియా..!

–ఎమ్మెల్యే జూలకంటి ఆగ్రహం..!



**మాచర్ల: జూన్ 08 ఆదివారం (పెన్ పవర్ న్యూస్)**
దేవతలు నడయాడిన నేల, సాక్ష్యాత్తు అమరలింగేశ్వరుడు కొలువుదీరిన పుణ్య క్షేత్రం ఏపీ రాజధానిని కండకావరంతో వేశ్యల రాజధాని అంటారా..? అని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం మాచర్ల పట్టణంలోని కిడ్స్ పాఠశాల వద్ద నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజా కార్యక్రమానికి ఎమ్మెల్యే జూలకంటి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.అనంతరం వనమహోత్సవంలో భాగంగా కిడ్స్ పాఠశాలలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏపీలో పరమ పుణ్య నేల, ప్రజా రాజాధాని అమరావతిని వేశ్యల నిలయం అని సంభోదించడం క్షమించరాని నేరం అని ఎమ్మెల్యే జూలకంటి ధ్వజమెత్తారు. రాజధానిపై వేశ్య అని ముద్రవేయడమంటే అది యావత్తు ఆంధ్రప్రదేశ్ లో ఉన్న మహిళలందర్నీ దూషించినట్లేనని వాపోయ్యారు. తప్పుడు విధానాలతో అవినీతి సొమ్ముతో స్థాపించిన జగన్ మీడియాలలో సైకోలు పైశాచికత్వంతో కన్నుమిన్ను కానకుండా డిబెట్లు పెట్టి.., తెలుగు తల్లిని సైతం దూషిస్తున్నారని ఆరోపించారు. అవినీతి మీడియాను, అరాచక రాజకీయ పార్టీ వైసీపీని అడ్డంపెట్టుకుని ప్రాంతాలు,మతాలు, కులాల మధ్య చిచ్చు రేపుతూ.., వికృత క్రీడకు తెరలేపుతున్నారని విమర్శించారు.

**జగన్ మీడియాపై చట్ట ప్రకారం చర్య తీసుకోవాలి..!**

జగన్ మీడియా సాక్షి పత్రిక, చానెల్ పై ప్రభుత్వం చట్ట ప్రకారం చర్య తీసుకునేలా మాచర్ల నియోజకవర్గంలోని అన్నీ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని శ్రేణులకు ఎమ్మెల్యే జూలకంటి పిలుపునిచ్చారు. అన్నీ మండల కేంద్రాల్లో సాక్షి ఛానెల్ పై ఫిర్యాదు చేసి.., చట్ట ప్రకారం న్యాయ పోరాటం చేయాలని ఆయన కోరారు. అలానే సాక్షి చానెల్ లో డిబెట్ పెట్టిన జర్నలిస్ట్ కొమ్మినేని, పాల్గొన్న కృష్ణంరాజు ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఏపీలో సాక్షి మీడియాను బ్యాన్ చేయకుంటే.., ఇటువంటి విద్వేశాలను రెచ్చగొట్టి మరెన్నో సంఘటనలకు జగన్ అండ్ కో పాల్పడుతారని జోష్యం చెప్పారు.

**గ్రీన్ మాచర్లకు సహకరించాలి..!**

మాచర్ల పరిశరాల పరిశుభ్రతతో పాటు పచ్చదనంతో పట్టణం విలసిల్లేలా అందరూ సహకరించాలని ఎమ్మెల్యే జూలకంటి కోరారు. పట్టణ నవీకరణకు, పచ్చదనానికి ప్రజలు, అధికారులు, పారిశ్రామికవేత్తలు, రాజకీయాలకు అతీతంగా మేధావులు బాధ్యతగా వ్యవహరించినప్పుడే గ్రీన్ మాచర్ల సాధ్యపడుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. బడి,గుడి, ప్రభుత్వ స్థలాలు, పార్కింగ్ స్థలాలు వంటి చిన్న స్థలం కనిపించినా.., మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అలానే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత దశాబ్ధాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు సైతం బాగుపడుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. మాచర్ల పట్టణానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయల ప్రత్యేక చొరవతో మౌళిక వసతులకు, తాగునీరు, ప్రజా సౌకర్యాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పెద్దఎత్తున నిధులు కేటాయిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, చైర్మన్ మదార్ సాహెబ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మసులా బీచ్ ఫెస్టివల్ అద్భుతః

నాలుగు రోజుల పాటు ఆనందాల హేల.. లక్షలాది పర్యాటకుల సందర్శన.

సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ రకాల ఫుడ్ స్టాల్స్, అమ్యూజ్మెంట్ రైడ్స్..

దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాల నుంచి సీ కయాకింగ్, కబడ్డీ, వాలీబాల్ క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు..

బీచ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడంలో విజయవంతం అయిన మంత్రి కొల్లు రవీంద్ర..!





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం,మంగినపూడి బీచ్: జూన్ 08:**
మంగినపూడి బీచ్ లో ఈ నెల 5వ తేదీ నుంచి 8వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు నిరాటంకంగా నిర్వహించిన మసులా బీచ్ ఫెస్టివల్ అద్భుతః అనేలా నిర్వహించారు. ఎండా లేదు.. వానా లేదు.. ట్రాఫిక్ లేదు.. మరొకటి లేదు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన లక్షలాది పర్యాటకుల ఆనందానికి ఏదీ అడ్డు లేదు. జూన్ 5వ తేదీ తొలిరోజు సాయంత్రం గేట్ ఆఫ్ అమరావతి ఐకానిక్ టవర్, వంద అడుగుల జాతీయజెండా ఆవిష్కరణతో రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రులు కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్ ఇతర ఉన్నతాధికారులు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. రెండవ రోజు నుంచి కబడ్డీ, వాలీబాల్, సీ కయాకింగ్ ఆటల పోటీలు.. బుల్లి, వెండి తెర నుంచి సినీ తారల సాంస్కృతిక కార్యక్రమాలు, ఫుడ్ కోర్టులో వివిధ రకాల వంటకాల రుచులు, హెలీ రైడ్, పారా గ్లైడింగ్, సముద్రంలో బోట్ రైడింగ్ వంటి అమ్యూజ్మెంట్ రైడ్స్ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వీటితో పాటుగా చిన్న పెద్ద తేడా లేకుండా వినోదాలను అందించే జెయింట్ వీల్, ట్రైన్, విమానం, కొలంబస్, అడ్వెంచర్ స్పోర్ట్స్, రోల్డ్ గోల్డ్ నగలు కలంకారి, ఆప్కో చేనేత వస్త్రాలు, కొండపల్లి, లేపాక్షి బొమ్మలు, ప్రపంచ ప్రసిద్ధి చెందిన బందరు లడ్డు, బందరు హల్వా, బాదం పాలు, కాకినాడ ఖాజా, స్మోక్ బిస్కెట్స్, గోదావరి జిల్లాల ప్రత్యేక వంటకాలు తదితర స్టాళ్లు పర్యాటకులను ఆకర్షించాయి. పర్యాటకులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధిక మొత్తంలో తాగునీరు, మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ప్రాంగణంలో పారిశుద్ధ్యం, మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు నిర్వహించేలా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. చిన్నపిల్లలు తప్పిపోకుండా ముందు జాగ్రత్తగా 5 సంవత్సరాలలోపు వయసున్న పిల్లలకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక గుర్తింపు టోకెన్లు అందించారు. జిల్లాను పర్యాటక రంగంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మంగినపూడి బీచ్ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ప్రభుత్వ ఆధ్వర్యంలో మసులా బీచ్ ఫెస్టివల్ 2025 పేరుతో జిల్లా యంత్రాంగం సహకారంతో బీచ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు సహకారంతో వచ్చిన పర్యాటకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సకల సౌకర్యాలు కల్పించి మసులా బీచ్ ఫెస్టివల్ నిర్వహించడంలో విజయవంతం అయ్యారనే చెప్పవచ్చు. బీచ్ ఉత్సవాలకు హాజరైన రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ, పురపాలక పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణం పౌర సంబంధాలు, రెవెన్యూ శాఖల మంత్రులు కందుల దుర్గేష్, పొంగూరు నారాయణ, కొలుసు పార్థసారథి, అనగాని సత్యప్రసాద్, శాప్ చైర్మన్ రవి నాయుడు, 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్ మసులా బీచ్ ఫెస్టివల్ ఉత్సవాలకు మంత్రముగ్ధులై, ఉత్సవాలను మంత్రి కొల్లు రవీంద్ర చాలా గొప్పగా నిర్వహించారని కితాబిస్తూ, మంగినపూడి బీచ్ భవిష్యత్తులో తప్పకుండా పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని, అందుకు తమ వంతు సహకారం అందిస్తామని వారు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఒక్క మాటలో చెప్పాలంటే రాష్ట్రంలోని ప్రజలందరి దృష్టిని మచిలీపట్నం వైపు మరల్చేలా విజయవంతంగా నిర్వహించిన ఈ మసులా ఫెస్టివల్ 2025, మంగినపూడి బీచ్ అభివృద్ధికి మార్గం ఏర్పడిందని, బీచ్ అభివృద్ధి చెందడానికి ఎంతో సమయం పట్టదు అనడంలో ఎలాంటి సందేశం లేదు.

# జర్నలిస్ట్ కృష్ణంరాజు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

– డొక్కా మాణిక్య వరప్రసాద్, మాజీ మంత్రి.



**పెన్ పవర్ గుంటూరు జూన్ 8**
గుంటూరు, రాజేందర్ నగర్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ... సీనియర్ జర్నలిస్ట్ కృష్ణంరాజు సాక్షి టీవీ లో లైవ్ డిబేట్ అమరావతిని వేశ్యల ల రాజధాని అని, రైతులు గురించి ఆలా మాట్లాడటం తీవ్రంగా ఖండిస్తున్నాను అని డొక్కా అన్నారు. మహిళలను కించపరిచి, మాట్లాడే వ్యక్తులను టీవీ చానల్స్ డిబేట్లో పాల్గొనకుండా నిషేధించాలి. సజ్జల పే రోల్ జర్నలిస్టుల్లో క్రిష్ణంరాజు ఒకరు అని డొక్కా అన్నారు. తన జీతం పెంచటం కోసం క్రిష్ణంరాజు ఇటువంటి వ్యాఖ్యలు చేసి ఉండొచ్చు అని అన్నారు. అమరావతి వేశ్యల రాజధాని అనటం దుర్మార్గం. అతను మాట్లాడిన భాష దుర్మార్గమైన భాష, ఇలాంటి కుసంస్కారమైన భావజాలం ఉన్న వ్యక్తులు చర్చ వేదికల్లో పాల్గొనకూడదు అని అన్నారు. జగన్ కళ్ళలో ఆనందం చూడటం కోసమే క్రిష్ణంరాజు అటువంటి వ్యాఖ్యలు చేశారు అని డొక్కా మండిపడ్డారు. రాజ్యంగ రచనలో అంబేద్కర్ పాత్ర లేదని గతంలో కూడా క్రిష్ణంరాజు వ్యాఖ్యానించాడు. కృష్ణంరాజు సాక్షి టీవీ లో పైడ్ జర్నలిస్ట్ సజ్జల రామకృష్ణ రెడ్డి జీతం పెంచడం లేదు అని, అందుకు అలా మాట్లాడటం దుర్మార్గం అని డొక్కా అన్నారు. కృష్ణం రాజుని సాక్షి టీవీ, సాక్షి పత్రిక, వైసీపీ అనుబంధ టీవీ ఛానల్స్ కు డిబేట్ కు రాకుండా బహిష్కరణ చెయ్యాలి.. గతంలో కూడా రాజ్యాగం వ్రాసింది అంబేద్కర్ కాదు అని కృష్ణంరాజు దుర్మార్గంగా ఒక వీడియోలో మాట్లాడాడు.... వైసీపీ కి దళితులు అంటే ఎందుకు అంత చులకన భావం, చిన్న చూపు, ఇలా చేయటం రాజకీయాల్లో మంచి పద్ధతి కాదు అని అన్నారు. సాక్షి చైర్ పర్సన్ భారతిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను కృష్ణంరాజు ను సాక్షి టీవీ లో డిబేట్ లో పాల్గొనకుండా చెయ్యాలి. ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీ వర్గాల వ్యతిరేకి క్రిష్ణంరాజు అని అన్నారు ఇప్పటికైనా వైసీపీ ద్వంద వైఖరి మానుకోవాలని హితువు పలికారు. మహిళలను, దళితులను, మైనారిటీల వర్గాలను కించపరిచే ఫ్యూడలిస్టు వ్యక్తులను బహిష్కరించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పాలకాయల వెంకట్, తెలుగుదేశం పార్టీ నాయకులు దేగల సీతారామయ్య పాల్గొన్నారు.

## మసులా బీచ్ ఫెస్టివల్‌లో

# త్రిమ్మకా చిత్రం బృందం సందడి..!













**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం,జూన్, 08:**

మసులా బీచ్ ఫెస్టివల్ లో త్రిముఖ చిత్ర బృందం సభ్యులు సందడి చేస్తున్నారు.. బందరకు చెందిన యోగేష్ కల్లే హీరో గా నటిస్తుండగా, హీరోయిన్ గా ఆకృతి అగర్వాల్ మరియు సాహితీ లు నటిస్తున్నారు. ఈ సినిమా డైరెక్టర్ గా రాజేష్ ఉన్నారు. ఈ సందర్భంగా మసులా బీచ్ ఫెస్టివల్ లో త్రిముఖ చిత్ర హీరో యోగేష్ మాట్లాడుతూ... త్రిముఖ సినిమాను పాన్ ఇండియా చిత్రంగా నిర్మాణం చేశామన్నారు. 5 భాషల్లో విడుదల చేయాలని చూస్తున్నామన్నారు. మూవీ ప్రమోషన్ ఇక్కడి నుంచి ప్రారంభిస్తున్నామన్నారు.. ఈనెల అంతా సినిమా ప్రమోషన్ చేస్తామన్నారు. ఈ నెలాఖరులోపు సినిమా విడుదల తేదీని ప్రకటిస్తామన్నారు. త్రిముఖ సినిమాలో సన్నీలియోన్ ప్రత్యేక పాత్ర చేశారన్నారు. నేను పుట్టి పెరిగింది మచిలీపట్నంలోనే అన్నారు. ఇక్కడే చదువుకున్నాను... నేను పుట్టిన ఊరి నుంచి నా సినిమా ప్రమోషన్ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# కొమ్మినేని కృష్ణంరాజు పై చర్య తీసుకోవాలంటూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు







**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,మచిలీపట్నం, జూన్, 08:**

పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండలం పోలీస్ స్టేషన్ నందు నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కూనపరెడ్డి వీరబాబు అధ్యక్షతన సభ్యసమాజం అవమానంతో తలదించుకునేలా అమరావతి ప్రాంత మహిళలను వేశ్యలు అంటూ సాక్షి ఛానల్ డిబేట్లో అతి నీచమైన వ్యాఖ్యలు చేసిన జర్నలిస్ట్ కృషంరాజు సాక్షి ఛానెల్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు ల మీద వెంటనే కఠిన చర్యలు తీసుకుని దీనికి వేదిక అయిన సాక్షి ఛానెల్ సాక్షి ఛానల్ ప్రసారాలను వెంటనే నిలిపివేయాలని బంటుమిల్లి పోలీస్ స్టేషన్ నందు పోలీస్ సిబ్బంది అర్జీ అందజేసిన మండలం నాయకులు.. మహిళ లోకం కన్నీరు పెట్టెలా చేసిన సాక్షి ఛానల్ ప్రసారాలను నిలిపివేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో డీసీ చైర్మన్ బొర్రా కాశీ , మాజీ జెడ్పిటిసి దాసరి జ్యోతి , ఎస్సీ సెల్ నాయకులు సుధాకర్ , బజని, ఎన్డీఏ కూటమి నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పాలిమర్స్ ఇండస్ట్రీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మర్రి రాజశేఖర్




**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 08 :**

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మొట్టమొదటిసారిగా ఇప్పటివరకు ఎక్కడ లేనటువంటి పాలిమర్స్ ఇండస్ట్రీని గుంటూరు నగరంలో నూతనంగా ప్రారంభించడం జరిగింది. ఈ %ఐ ఉ ।% పాలిమర్స్ %ఉఉఆ% ఇండస్ట్రీని ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ స్విచ్ ఆన్ చేసి యంత్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ దంటు అయ్యప్ప రెడ్డి ని అభినందించి ఈ సంస్థ పురోగతిని సాధించి మీ లక్ష్యాలను చేరుకోవాలని తద్వారా ఎంతోమంది ఉపాధి అవకాశాలు కూడా పొందుతారని భగవంతుని ఆశీస్సులు కూడా ఎల్లప్పుడూ మీకు ఉండాలని ఆకాంక్షించారు ఈ ప్రారంభ కార్యక్రమం లో కొలకలూరి కోటేశ్వరావు ,కొత్త చిన్నపరెడ్డి ,ఉప్పుటూరి నర్సిరెడ్డి , యాజలి జోజిబాబు తదితరులున్నారు.

## ప్రతి కుటుంబానికి మంచిని అందిస్తాం ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 8**

పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామపంచాయతీ పరిధిలోని కత్తివారిపాలెం హౌసింగ్ కాలనీ నందు రూ.76.41 లక్షల వ్యయంతో జలజీవన్ మిషన్ పనుల శంకుస్థాపన చేసిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు . ఈ కార్యక్రమంలో బావుడా చైర్మెన్ సలగల రాజశేఖర్ బాబు,ఎం.ఆర్.ఓ.డి.వెంకటేశ్వరావు, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబి రెడ్డి,పిట్టలవానిపాలెం మండల పార్టీ అధ్యక్షులు ఆఫ్జల్ మరియు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల నియోజకవర్గ పరిధిలో ఉన్న మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా ఎస్సీలకు కేటాయించడంపై ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నా

**బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులుబాపట్ల డాక్టర్ గుదేరాజారావు**




**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 8:**

బాపట్ల నియోజకవర్గంలో ఎస్సీ కమ్యూనిటీ ప్రజలు అధిక శాతం లో ఉన్నందున మరియు మార్కెట్ యాడ్ కమిటీ ఏర్పడిన దగ్గర నుండి ఎస్సీ సామాజిక వర్గం చెందినవారు అధ్యక్షులుగా ఎన్నిక కాపడకపోవడం దురదృష్టం, ఎస్సీ సామాజిక ప్రజల పక్షాన బహుజన సమాజ్ పార్టీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కేటాయించాలని స్థానిక ఎమ్మెల్యే ని కోరడం జరిగినది. ఆ పరిణామాల కారణంగా వైస్ చైర్మన్ గా ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మాల కమ్యూనిటీ వ్యక్తి అయినా ఏపూరి భూపతి మాస్టర్ కి కేటాయించడం స్థానిక ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము.

## ఏపీ ఈఏపీ సెట్‌లో నక్షత్ర కళాశాలకు ఉత్తమ ర్యాంకులు



**కందుకూరు పెన్ పవర్, జూన్ 8**

సంచలన విజయాలకు కేరాఫ్ అడ్రస్ నక్షత్ర ఐఐటీ జేఈఈ అకాడమీ అని డైరెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం ప్రకటించిన ఏపీ ఈఏపీ సెట్ -2025 పరీక్షా ఫలితాలలో సాధారణ విద్యార్థులతో అసాధారణ ర్యాంక్లు సాధించి జిల్లాస్థాయి లో రాష్ట్ర స్థాయి లో అత్యుత్తమ ర్యాంక్లు సాధించిన నక్షత్ర ఐఐటీ జేఈఈ అకాడమీ విద్యార్థులు ప్రదర్శించిన మెరుగైన తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. పి. స్పందన 996, ఇందు 1358 కే. ప్రదీప్ కుమార్ 2685, లక్ష్మీ మానస 3399, వెంకట కార్తీక్ 3619, ముఖేష్ 67 75 నీలిమ 8799, శ్రీజ 10186 ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్లు పి. శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో నక్షత్ర ఐఐటీ జేఈఈ అకాడమీ విద్యాసంస్థకు గుర్తింపు తీసుకురావడానికి సహకరించిన మా విద్యార్థులకు,పేరెంట్స్ వారి శ్రేయోభిలాషులకు మరియు ఈ ఫలితాలు సాధించుటకు కృషిచేసిన మా అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందికి అభినందనలు తెలియజేస్తూ, మాకు అన్నివేళలా సహకరిస్తున్న ఆత్మీయులైన మా కళాశాల యాజమాన్యము కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నక్షత్ర ఐఐటీ జేఈఈ అకాడమీ డైరెక్టర్లు పి. శ్రీనివాసులు , అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఉగ్ర



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 8**

మండలంలోని పెద్దగోగులపల్లి గ్రామంలో కోదండ రామస్వామి ధ్వజస్తంభం నవగ్రహ ప్రతిష్ట కార్యక్రమ మహోత్సవము ఘనముగా నిర్వహించారు ఆదివారం ఉదయం నుండి స్వామివారికి అభిషేకాలు పూజలు నిర్వహించారు పండితులు సంప్రదాయబద్ధంగా వేద మంత్రోచ్చారణల మధ్య ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంను గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ పూజా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## చంద్రశేఖరపురం తహసిల్దార్‌గా హుస్సేన్ నియామకం


**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 8**

చంద్రశేఖరపురం తహసిల్దార్ గా హుస్సేన్ నియమకాన్ని జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా ఉత్తర్వులు జారీ చేశారు హుస్సేన్ నెల్లూరు కలెక్టరేట్లో పని చేస్తూ బదిలీపై చంద్రశేఖరపురం తాహాసిల్దారుగా నియమితులయ్యారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన శాసనసభ్యులు ఉగ్ర

**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జూన్ 8**

సీనియర్ జర్నలిస్ట్ ఆవుల నాగకుమార్, గీత దంపతుల కుమార్తె గాయత్రి, వరుడు రుద్రమూర్తిల వివాహం ఇటీవల తెనాలి పట్టణంలో అత్యంత వైభవంగా జరిగింది. ఆదివారం పట్టణంలోని శ్రీషిరిడి సాయినాథుని కళ్యాణ మండపంలో నిర్వహించిన రిసెప్షన్ మహోత్సవంలో కనిగిరి శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, మాజీమంత్రి ముక్కు కాశిరెడ్డి, పలువురు రాజకీయ ప్రముఖులు, ప్రజాసంఘాల నాయకులు, జర్నలిస్టులు తదితరులు రిసెప్షన్ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# యోగాతో ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ సాధ్యం

## - జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ









**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 07**

భారతీయ వారసత్వ సంపద అయిన యోగాభ్యాసంతో మానసిక వికాసం, ఆరోగ్య జీవన విధానం సొంతమవుతుందని జాయింట్ కలెక్టర్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం కొత్తపట్నం మండలంలోని కొత్తపట్నం బీచ్ నందు యోగాంధ్ర - 2025 లో భాగంగా ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య ఆంధ్ర సాకారం దిశగా వడివడిగా అడుగులేస్తూ ఆరోగ్య భద్రతకు చర్యలు తీసుకుంటోందన్నారు. భారతీయ వారసత్వ సంపద అయిన యోగ విశిష్టత ను గుర్తించి ఐక్యరాజ్య సమితి 2014 న జూన్ 21 న అంతర్జాతీయ యోగ దినోత్సవంగా ప్రకటించగా అప్పటి నుండి 10 అంతర్జాతీయ యోగ దినోత్సవాలను జరుపుకున్నామన్నారు. ఈ ఏడాది జూన్ 21 న జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని వైజాగ్ లో జరిగే యోగ కార్యక్రమంలో ప్రధాన మంత్రి పాల్గొననున్న నేపథ్యంలో యోగ దినోత్సవ రోజున రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మంది ప్రజలు భాగస్వాములు కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు నివ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగానే గత నెల 21వ తేదీ నుంచి నెల రోజుల పాటు యోగాంధ్ర క్యాంపెయిన్ ను రాష్ట వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములు చేసేందుకు పెద్ద ఎత్తున రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని చేపట్టడంతో పాటు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు యోగ శిక్షణ కార్యక్రమాలు, కాంపిటీషన్స్ నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో కూడా యోగ రోడ్డు ను ఏర్పాటు చేసి ప్రతి రోజూ యోగ సాధన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి వర్గాన్ని యోగాంధ్రలో భాగంచేసే లక్ష్యంతోనే థీమ్ యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా ప్రకాశం జిల్లాలో ఇప్పటికే మల్లవరం, త్రిపురాంతకం పర్యాటక ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించామని, ఈ రోజున సుమారు రెండు వేల మందితో కొత్తపట్నం బీచ్ నందు యోగ కార్యక్రమాన్ని జరుపుకోవడం జరుగుచున్నదన్నారు. ఈ నెల 15వ తేదీ ఆదివారం సింగరాయకొండ మండలం, పాకల బీచ్ లో ప్రత్యేక యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వివరించారు. 20వ తేదీన సుమారు పది వేల మంది స్వయం సహాయక సంఘాల సభ్యులతో ప్రత్యేక యోగ కార్యక్రమాన్ని జరుపుకోనున్నట్లు తెలిపారు. జిల్లాలో కనీసం పది లక్షల మందిని యోగాసనాల కార్యక్రమంలో భాగస్వాములు చేసే లక్ష్యంతో గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ప్రత్యేక యోగా ట్రైనర్లతో పెద్దఎత్తున యోగాసనాల శిక్షణ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ తన దైనందిన జీవితంలో యోగ ను భాగంగా చేసుకుని 45 నిమిషాల పాటు యోగాను రోజూ ఆచరించినట్లైతే జీవితాంతం ఆరోగ్యంగా, ఆనందంగా ఉండొచ్చన్నారు. ప్రతి రోజూ యోగ సాధన వలన హెల్త్ ఇండికేటర్స్ కు పెంపొందిపబడుతాయన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, డిపిఓ వెంకట నాయుడు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వెంకటేశ్వర రావు, పశు సంవర్ధక శాఖ డి డి రవి కుమార్, బిసి కార్పోరేషన్ ఈడి వెంకటేశ్వర రావు, సెట్నల్ సీఈఓ శ్రీమన్నారాయణ, తహసీల్దార్ మధుసూదన్ రావు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు జగన్ రెడ్డి

# క్షమాపణ చెప్పాలి

- అమరావతి పై వ్యాఖ్యలతో మహిళలను అవమానించారు

-రాష్ట్ర రాజధానిపై దుష్ప్రచారంతో దాడి

-మహిళల శీల హననం చేసిన వారిని శిక్షించాలి

-అమరావతి బీసీ ఎస్సీలను అగౌరవ పరిచారు

-కుంభకోణాల నుంచి మళ్ళించేందుకే దిగజారుడు రాజకీయాలు

-ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 08**

జగన్మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో విధ్వంసాలు, కుంభకోణాల నుంచి ప్రజాదృష్టి మళ్ళించేందుకే దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాడని, తన అక్రమ మీడియాతో అమరావతిపై వ్యాఖ్యలతో మహిళలను అవమానించారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆచార్య నాగార్జునుడు ప్రపంచస్థాయి విశ్వ విద్యాలయం నిర్వహించిన ప్రాంతం అమరావతి అని పేర్కొన్నారు. ప్రముఖ బౌద్ధ క్షేత్రం,శాతవాహనుల రాజధాని,బడుగు, బలహీన వర్గాలు అధికంగా ఉన్న ప్రాంతం,నవ్యాంధ్ర ప్రజా రాజధాని అమరావతి అన్నారు. ఇంతటి పవిత్రమైన, ప్రముఖమైన అమరావతి పై సాక్షి చానల్లో జగన్ డైరక్షన్ లేకుండా నీచాతినీచమైన దుష్ప్రచారం దాడి చేయడం జరగదన్నారు. అమరావతిపై దుష్ప్రచార దాడి చేయించినందుకు, మహిళల శీల హననం చేయించినందుకు జగన్ వెంటనే రాష్ట్ర ప్రజలకు, మహిళలకు, బడుగు బలహీన వర్గాలకు, ఆధ్యాత్మికవాదులకు వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సాక్షి డిబేట్ లో జర్నలిస్టుల ముసుగులో ఉన్న సంస్కారహీనులు మరియు కిరాయి బ్యాచ్ మహిళలను కించపరుస్తూ నీచపు వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు.ఇది రాష్ట్ర మహిళల వ్యక్తిత్వం మీద నీచుడు మాట్లాడి ఆడబిడ్డలను అవమానించాడన్నారు. సాక్షిలో 5 కోట్ల మంది భవిష్యత్తుతో ముడి పడిన రాష్ట్ర రాజధాని విషయంలో ఇదే విధంగా విషం చిమ్ముతూనే ఉంటుందన్నారు. సైకోకి, ఆపార్టీకి 11 సిట్లకే పరిమితమైనా,ఇంకా మార్పు రాలేదన్నారు. ఇటువంటి నీచులు సమాజానికి ప్రమాదకరం అన్నారు. జగన్ రెడ్డి కుంభకోణాలపై ప్రజాదృష్టి మళ్లించడానికే అమరావతిపై ఈ దుర్మార్గపు దాడి చేయించారని,స్వార్ధ రాజకీయం కోసం ఇంత నీచానికి దిజారిన జగన్ వైఖరిని ప్రజలు, మేధావులు, ప్రజాసంఘాలు, ప్రజా స్వామ్యవాదులు ఖండించాలన్నారు. ఈ తీవ్ర నేరపూరిత ప్రచారంపై ప్రభుత్వం, మహిళా కమిషన్, ఎస్సీ కమిషన్, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తగు చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి నీచప్రచారాలు జరగకుండా వుండాలంటే ప్రజలందరూ తగు నిరసనలు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.



## హై స్కూల్ ప్లస్ విద్యార్థులు ఎంసెట్‌లో ప్రతిభ







**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 8**

చంద్రశేఖరపురం మండలంలోని కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ లో చదువుతున్న ముగ్గురు విద్యార్థులు ఎంసెట్ లో ప్రతిభ కనబరిచారు ఇంజనీరింగ్ విభాగంలో జొన్నలగడ్డ జ్యోతి 23027వ ర్యాంకు సాధించారు ఈ విద్యార్థికి ఇంటర్మీడియట్లో 911 మార్కులు సాధించారు మెడికల్ విభాగంలో ఎస్సీ కేటగిరికి చెందిన లక్కిపోగు అఖిల 23605 వ ర్యాంకు సాధించారు ఇంజనీరింగ్ విభాగంలో గోగు మహాలక్ష్మి 48198 వ ర్యాంకు సాధించారు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ బోడా ప్రసాద్, అధ్యాపక బృందం, కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇ చలపతిరావు, విద్యా కమిటీ చైర్మన్ యం మస్తానయ్య అభినందించారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## సూర్యలంక సముద్రతీరంలో కొట్టుకుపోతున్న వ్యక్తి ప్రాణాలను రక్షించిన మేరైన్, రూరల్ పోలీసులు మరియు గజఈత గాళ్ళు.



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 8:**

బాపట్ల సూర్యలంక సముద్ర తీరంలో వ్యక్తి కొట్టుకుపోతుండగా ఆ ప్రదేశంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది, గజఈతగాళ్ళు వెంటనే స్పందించి అతని ప్రాణాలను కాపాడినారు వివరాలలోకి వెళితే బట్టిప్రోలు మండలం అద్దేపల్లి గ్రామానికి చెందిన చేబ్రోలు కిషోర్ తండ్రి భూషయ్య (37) ఆదివారం ఉదయం సూర్యలంక సముద్రతీరంలో మునుగుతుండగ ప్రమాదవశాత్తు అకస్మాత్తుగా వచ్చిన సుడిలో చిక్కుకొని సముద్రంలో మునిగిపోతుండడంతో అక్కడే విధులలో ఉన్న ఔట్ పోస్ట్ పోలీస్ సిబ్బంది, గజ ఈతగాళ్ళు వెంటనే స్పందించి తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా హుటాహుటిన సముద్రంలోకి దూకి చేబ్రోలు కిషోర్ ప్రాణాలను రక్షించి ఒడ్డుకు చేర్చి, ప్రధమ చికిత్స అందజేసినారు.మేరైన్ ఎస్సై శ్రీనివాసరావు, రూరల్ హెడ్ కానిస్టేబుల్ పోతురాజు, నాగరాజు, నరసింహ, గజఈత గాళ్ళను యాత్రికులు అభినందించారు.

## పల్నాడు పారిశ్రామీకంగా పురోగమించాలి..!

**-ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**



**దుర్గి: జూన్ 08 ఆదివారం (పెన్ పవర్ న్యూస్)**

పారిశ్రామీకవేత్తలు పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టి పల్నాడును పారిశ్రామీకంగా పురోగమించేలా కృషి చేయాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కోరారు. ఆదివారం దుర్గి మండలం, ఆత్మకూరు శివారులో ప్రముఖ కాంట్రాక్టర్ మారం ప్రసాద్ తారు ప్లాంట్ పరిశ్రమ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే జూలకంటి ముఖ్య అతిధిగా హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్లాంట్ కు సంబంధించిన మిషనరీస్ ను ఆయన బటన్ నొక్కి ప్రారంభించారు. పరిశ్రమ ప్రాంగణంలో వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., మాచర్ల నియోజకవర్గంలో పరిశ్రమల స్థాపనకు అనుకూలమైనదని.., అవసరమైన మౌళిక వసతులను యుద్ధప్రాతిపదికన సిద్దం చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దుర్గి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిరబిరా కృష్ణమ్మ.. రైతులను ఆదుకోవమ్మ..!

**విగ్రహ ప్రతిష్టామహోత్సవంలో జూలకంటి..!**



**రెంటచింతల: జూన్ 08 (పెన్ పవర్ న్యూస్)**

రెంటచింతల మండల పరిధిలోని సత్రశాల కృష్ణనదీ తీరాన కొలుదీరిన ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామి వారి ఆలయం ప్రాంగణంలో శ్రీ కృష్ణవేణి అమ్మవారి విగ్రహ ప్రతిష్టామహోత్సవం ఆదివారం కన్నుల పండువగా సాగింది. ఈ ఉత్సవాలకు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని.., ఆయన చేతులమీదిగా అమ్మవారి విగ్రహాన్ని వేదోక్తంగా ప్రతిష్టించారు. అనంతరం గర్భాలయంలో కొలువుదీరిన పరమేశ్వరుడు, పార్వతీ మాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు పూర్ణకుంభం, మంగళ వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. పూజాదికార్యక్రమాలు అనంతరం వేదపండితులు వేదాశీర్వచనలతో శేష వస్త్రాలను సమర్పించి.., తీర్థప్రసాదాలను అందజేశారు.

**పచ్చదనం ప్రగతికి సోపనాలు..!**

ప్రాంతాల ప్రగతికి పచ్చదనం ఎంతగానో దోహదపడుతోందని ఎమ్మెల్యే జూలకంటి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు సత్రశాల శివాలయం ప్రాంగణంలో కూటమి నేతలతో కలిసి వన మహోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయ ప్రాంగణంలో వివిధ రకాల మొక్కలను నాటారు. ప్రజలు తొలకరిలో పెద్దఎత్తున మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెంటచింతల మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల పట్ల గౌరవం లేని పార్టీ వైసిపి

### ఆంధ్ర రాజధాని అమరావతిపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన కృష్ణంరాజును వెంటనే అరెస్టు చేయాలి

### మహిళలను కించపరుస్తున్న వైసిపి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు - మండల బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు

**పెన్ పవర్ బెల్లంకొండ జూన్. 7**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి మహిళను తీవ్రంగా కించపరిచేలా మాట్లాడుతున్న వైసీపీ నేతలు, ఆ పార్టీ చానల్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మండల బీసీ సెల్ అధ్యక్షులు గుంజా గంగారావు హెచ్చరించారు. శనివారం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజలు తమకు ఓటు వేయలేదని అక్కసు వైసిపి నేతల్లో స్పష్టంగా కనిపిస్తోందని, రాష్ట్రంలో వైసీపీ నేతలు మృగాల మాదిరిగా మారిపోయి ఇష్టానుసారం ప్రవర్తించటం వారి బరితెగింపుకు నిదర్శనం అని వారికి త్వరలోనే ప్రజల నుండి తీవ్ర ప్రతిఘటన తప్పదనీ హెచ్చరించారు. మహిళల ఆత్మాభిమానం మీద, అమరావతి మీద విద్వేషంతో చేస్తున్న అసత్య ప్రచారం మీ దిగజారుడుతనానికి పరాకాష్ట అని, మహిళల జోలికి వచ్చినా, ఆడపిల్లలను అల్లరి చేసినా, అఘాయిత్యాలకు పాల్పడినా వారికి



అదే చివరి రోజు అని మా ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే హెచ్చరిస్తున్న కూడా వైసిపి నేతలు నోరు పారేసుకుంటున్నారని, మహిళలను కించపరిచేలా ఎవ్వరు మాట్లాడినా కూటమి ప్రభుత్వం ఊరుకోదని హెచ్చరించారు.అసలు జగన్ రెడ్డి, భారతీ రెడ్డిలు తమ అధికార కాంక్ష కోసం తల్లి విజయమ్మ, సోదరి షర్మిలను తీవ్రంగా వాడుకొని, ఇంటి నుండి తరిమి వేయటం చూస్తే వారికి మహిళల పట్ల ఏ మాత్రం గౌరవం ఉందో అర్థం అవుతుందనీ, అధికారంలో ఉన్నప్పుడు అమరావతి మహిళలను కొట్టించటం, తీవ్ర అసభ్య పదజాలంతో దూషించటం మర్చిపోకముందే, అధికారం కోల్పోయిన కూడా మహిళలను ఇంత అసభ్య పదజాలంతో దూషించటం, ఇటువంటి వారిని పెట్టీ డిబెట్లు పెట్టిన సాక్షి యాజమాన్యం వై.యస్ భారతీ వెంటనే మహిళలకు క్షమాపణలు చెప్పాలని, దూషించిన కృష్ణంరాజును మహిళా కమిషన్ సుమోటోగా స్వీకరించి వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు.

# అమరావతిని వేశ్యల రాజధాని అనటం వెనుక పెద్ద కుట్ర దాగి ఉంది..


### గుంటూరు జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి..

**పెన్ పవర్ గుంటూరు జూన్. 8**

అధికారాన్ని అడ్డం పెట్టుకొని వైసీపీ నేతలు సాగించిన దమనకాండను, దాష్టికాలను అధికారం కోల్పోయినా కూడా ఆ పార్టీ కాలకేయులు ఇంకా కొనసాగిస్తూనే ఉన్నారని , వైసీపీ నేతల పాపాలకు ప్రాయశ్చిత్తం లేదని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర రాజధాని అమరావతిని వేశ్యల రాజధానిగా అభివర్ణిస్తూ సాక్షి ఛానెల్ లో పాత్రికేయులు కొమ్మినేని శ్రీనివాస్ , కృష్ణంరాజులు చేసిన వ్యాఖ్యలపై అయన తీవ్ర అగ్రహాన్ని వ్యక్తం చేశారు. మహిళల ఆత్మగౌరవానికి , ఆత్మభిమానానికి భంగం కలిగేలా మాట్లాడిన వీరిరువురిపై చట్టప్రకారం కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివారం జనసేన శ్రేణులు పశ్చిమ విభాగ డీయస్పి కే అరవింద్ కు ఫిర్యాదు చేసాయి. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్ కు బంగారుబాట వేసే రాజధానిపై వైసీపీ నేతలు మెదటినుంచి కాలకూట విషం చిమ్ముతూనే ఉన్నారని విమర్శించారు. కమరావతనీ , స్మశానమని , దళారుల నిలయమని ఎన్ని విష ప్రయోగాలు చేసినా ఫలించకపోవటంతో ఇప్పుడు మహిళలపై ఇంతటి దారుణ వ్యాఖ్యలకు ఒడిగట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో రాజధాని అభివృద్ధి శరవేగంతో ముందుకు సాగుతుండటంతో వైసీపీ నేతలు తట్టుకోలేక పోతున్నారన్నారు. రాజధాని నిర్మాణం కోసం వేల ఎకరాల పంట భూమిని త్యాగం చేసిన రైతులకు వైకాపా ఇచ్చే గౌరవం ఇదా అని ప్రశ్నించారు. పాత్రికేయుల ముసుగులో ఉన్న వైసీపీ చీడ పురుగులైన కొమ్మినేని శ్రీనివాస్ , కృష్ణంరాజులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. వీరు చేసిన వ్యాఖ్యలు కేవలం రాష్ట్ర మహిళల మనసులనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు మహిళామణుల హృదయాలను ఛిద్రం చేశాయన్నారు. ఇంత జరుగుతున్నా సాక్షి ఛానెల్ చైర్మన్ వై యస్ భారతీ రెడ్డిలో ఏ మాత్రం చలనం లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఒక వార్త ఛానెల్ ప్రజల్ని అవమానించటానికి వేదిక అవ్వటం ప్రజాస్వామ్యానికి ప్రమాదసూచికని ఆందోళన వ్యక్తం చేశారు. జనసేన పార్టీ రాజధాని రైతుల వెంటే ఉంటుందని, మహిళల గౌరవాన్ని , ఆత్మభిమానాన్ని కాపాడే







బాధ్యతను సమర్ధవంతంగా మోస్తుందని ఆళ్ళ హరి అన్నారు. పశ్చిమ విభాగ డీ యస్పి అరవింద్ మాట్లాడుతూ జనసేన నాయకులు ఇచ్చిన ఫిర్యాదుపై ఉన్నతాధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మెహబుబ్ బాషా , స్టూడియో బాలాజీ , నండూరి స్వామి , పగిడిపోగు రమేష్ , మిరియాల వెంకట్ , షంషేర్, మంత్రి లోకేష్ పాల్గొన్నారు.

# తెదేపాతోనే ఆర్యవైశ్యుల అభివృద్ధి

### శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు

### వ్యవసాయం, వ్యాపారం పరిపుష్టిగా ఉంటేనే సామాజిక అభివృద్ధి సాధ్యం.

### అట్టహాసంగా తెదేపా ప్రోగ్రాం కమిటీ చైర్మన్ గా తాళ్లూరి ప్రమాణ స్వీకరణ.



**పెన్ పవర్, నరసరావుపేట ప్రతినిధి, జూన్ 8**

తెలుగుదేశం పార్టీతోనే ఆర్యవైశ్యుల అభివృద్ధి సాధ్యమని శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. ఆదివారం తెదేపా ప్రోగ్రాం కమిటీ చైర్మన్ గా తాళ్లూరి సత్యనారాయణ పదవి బాధ్యతల ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. పట్టణంలోని శ్రీ పట్టాభిరామ స్వామి దేవస్థానంలో జరిగిన ఈ కార్యక్రమానికి తెదేపా సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అరవిందబాబు మాట్లాడుతూ... ఈ ఎన్నికల్లో నా గెలుపులో ఆర్యవైశ్యుల పాత్ర కూడా కీలకంగా ఉందన్నారు. మొదట్నుంచి వారు పార్టీకి అండగా ఉన్నారని గుర్తు చేశారు. వ్యవసాయం, వ్యాపారం సమృద్ధిగా జరిగితేనే సంతృప్తికరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని, ఈ రెండు ఒకదానితో ఒకటి అవినావ భావ సంబంధాలు కలిగి ఉంటాయన్నారు. మన కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్యవైశ్యుల రాజకీయ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. వైయస్సార్సీపి నాయకులు మహిళలని కించపరిచే విధంగా మాట్లాడటం తగదన్నారు. వారిని సముచిత రీతిలో గౌరవించాలన్నారు. నియోజకవర్గంలో మహిళలకు అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య మాట్లాడుతూ పట్టణములో వేధింపులేని వాణిజ్యం, వాతావరణం ఉంటుందనే నమ్మకంతోనే అన్ని వర్గాల వారు అరవింద్ బాబుకు ఓట్లు వేసి గెలిపించారన్నారు. ఒక్క పట్టణంలోనే 19,705 ఓట్ల మెజార్టీ రావడమే ఇందుకు నిదర్శన మన్నారు. పల్నాటి పౌరుషం తాళ్లూరి సత్యనారాయణ లో ఉందన్నారు. ఏ పని అప్పగించినా చిత్తశుద్ధితో పనిచేసేవారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా తాళ్లూరి సత్యనారాయణ మాట్లాడుతూ మా కుటుంబం మొదటి నుంచి తెలుగుదేశం పార్టీని అంటిపెట్టుకొని ఉన్నామన్నారు. నన్ను నమ్మి ప్రోగ్రాం కమిటీ చైర్మన్ గా అవకాశం కల్పించిన శాసనసభ్యులు వారికి, ఇతర నాయకులకు అయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సత్యనారాయణను కూటమి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాల సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఆర్యవైశ్య ప్రముఖులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వనం.. మానవుని జీవన విధానం..!

**-మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి**



**కారంపూడి : జూన్ 08 (పెన్ పవర్ న్యూస్)**

చెట్లను నాటి.. వనాల పెంపకానికి ఉద్యమిస్తే మానవ జీవన విధానంలో ఎన్నో అద్భుతాలను సృష్టించవచ్చని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణంలో అధికారులు, ఓటమి నేతలతో కలిసి వివిధ రకాల మొక్కలను ఆయన నాటారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా.., పచ్చదనంగా ఉన్నప్పుడే ప్రాంతాల్లో ప్రశాంతత సంతరించుకుంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాజానికి పట్టిన చీడ సాక్షి..!

**-మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి**





**కారంపూడి: జూన్ 08 (పెన్ పవర్ న్యూస్ )**

సమాజానికి పట్టిన చీడ జగన్ రెడ్డి అవినీతి మీడియా సాక్షి అని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ధ్వజమెత్తారు. ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని వేశ్యల రాజధాని అని సాక్షి మీడియాలో జగన్ రెడ్డి సతీమణి భారతి రెడ్డి మాట్లాడించడం పై నిరసన వ్యక్తం చేస్తూ స్థానిక ప్రధాన కూడలిలో కూటమి కార్యకర్తలు, నాయకులతో కలిసి సాక్షి ప్రతులను ఎమ్మెల్యే తగలబెట్టి, అసహనాన్ని వ్యక్తం చేశారు. దైవంతో సమానమైన రాజధానిని వేశ్యగా చిత్రీకరించి, కామెంట్స్ చేసిన జర్నలిస్టులు కొమ్మినేని, కృష్ణంరాజు లను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం కారంపూడి పిఎస్ లో కూటమి నాయకులు సాక్షి యాజమాన్యం పై నీచంగా మాట్లాడిన జర్నలిస్టుపై ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఓటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగు మహిళా ఆధ్వర్యంలో నిరసనలు..!



**మాచర్ల: జూన్ 08 (పెన్ పవర్ న్యూస్)**

ఆంధ్రులకు దైవ సమానమైన అమరావతి రాజధానిని వేశ్యల రాజధాని అని అవమానించడం అంటే కన్నతల్లిని దూషించడమేనని మాచర్ల తెలుగు మహిళ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం పట్టణ మున్సిపల్ సెంటర్ లో వారు మీడియాతో మాట్లాడుతూ.. జగన్ మీడియా సాక్షి ఛానల్ లో యావత్తు ఆంధ్రప్రదేశ్ మహిళలను, రాజధాని అమరావతిని కించపరిచేలా మాట్లాడిన జర్నలిస్టులు కొమ్మినేని శ్రీనివాసరావు, కృష్ణంరాజు లను తక్షణమే అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలానే ఆంధ్రప్రదేశ్ లో సాక్షి మీడియా సర్క్యులేషన్ ను, చానెల్ డిస్ట్రిబ్యూషన్ ను తక్షణమే నిలిపివేసి, నిషేధం విధించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం సాక్షి ప్రతులను తగలబెట్టి, పట్టణ సీఐ ప్రభాకర్ కు సాక్షి ఛానల్, జర్నలిస్టులు కొమ్మినేని, కృష్ణంరాజులపై ఫిర్యాదు కాపీని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ వారికి, సాక్షి మీడియా వారికీ బుద్ధిని ప్రసాదించు దేవుడా- డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు




**పెన్ పవర బ్యూరో బాపట్ల జూన్ 8**

పవిత్ర గంగా జలంతో నాటి ప్రధాని నరేంద్ర మోది చాలా పవిత్రంగా శంకుస్థాపన చేసిన దేవతల రాజధాని ప్రజల రాజధానిగా ఎంచబడుతున్న అమరావతి రాజధాని గురించి, రాజధాని మహిళల గురించిసాక్షి టెలివిజన్ డిబేట్ కార్యక్రమంలో వి వి ఆర్ కృష్ణంరాజు చేసిన అసభ్యకరమైన మాటలు (వేశ్యల రాజధాని అని) క్షమించరానివి. స్త్రీ జాతి ఆత్మగౌరవాన్ని, మొత్తం స్త్రీ సమాజాన్ని అవమానపరిచే విధంగా మాట్లాడిన కృష్ణంరాజుని దేశద్రోహం కింద కేసు నమోదు చేయాలని,,అదే విధంగా ఇలాంటి అసభ్యకరమైన విషయాలను పెంచి పోషిస్తున్న సాక్షి టీవీ యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని ఈరోజు చందోలు పోలీస్ స్టేషన్ నందు తెలుగు మహిళా అధ్యక్షురాలు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆఫ్జాల్ మరియు పార్టీ సీనియర్ నాయకులు మహిళలతో కలిసి వినతి పత్రం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కి సమర్పించడం జరిగినది.

## అమరావతి మహిళ రైతులను కించపరుస్తూ సాక్షి టీవీ డిబేట్ మాట్లడిన కృష్ణ రాజు పై కర్లపాలెం పోలిస్ స్టేషన్లో పిర్యాదు



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 8:**

అమరావతి మహిళలను సాక్షి లైవ్ డిబేట్లో వేశ్యలన్న కృష్ణమరాజు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మహిళలను అవమానిస్తే కూటమి ప్రభుత్వం ఊరుకోదని, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు సూచనల మేరకు కర్లపాలెం తెలుగు మహిళా అధ్వర్యంలో కర్లపాలెం పోలిస్ స్టేషన్లో కంప్లైంట్ చేసిన కర్లపాలెం తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళా నాయకులు ఈ కార్యక్రమానికి సంఘీభావంగా కర్లపాలెం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు యేపూరి భూపతి రావు, బాపట్ల పార్లమెంటు తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు నక్కల వెంకటస్వామి, కర్లపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ బాజీ, కర్లపాలెం గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి పిట్ల వసంత రెడ్డి, టిడిపి నాయకులు భేతాళం బాల రామ రాజు, యూనిట్ ఇంఛార్జిలు మద్దిబోయిన బుల్లియ్య, అంగలకుదురు ప్రకాష్ రావు, నాయకులు ఆట్ల బాల శంకర్ రెడ్డి, ముద్దినూరి రామరాజు ఉన్నారు. కంప్లైంట్ చేసిన మహిళ కమిటీలో కర్లపాలెం మండల తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి అంగలకుదురు భవాని, మహిళ నాయకులు ముద్దనూరు సావిత్రి, సాగి ఝాన్సీ,పెనుమెత్స హరిమ్మ, ముద్దనూరు అంకమ్మ తదితరులు పాల్గన్నారు.

## పెడన ఎమ్మెల్యే ఆదేశాలతో పెడన హిందూ స్మశాన వాటికలో పిచ్చి మొక్కల తొలగింపు

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్, 08**

స్థానిక శాసన సభ్యులు కాగిత కృష్ణప్రసాద్ సహకారంతో వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు హిందూ స్మశాన వాటిక నందు పిచ్చి మొక్కల నివారణకు అవసరమైన గడ్డి మందు పిచికారి కార్యక్రమం పెడన హిందూ స్మశాన వాటిక నందు ఆదివారం చేపట్టినారు. య.13.57 సెంట్ల విస్తీర్ణంలో ఉన్న కలుపు మొక్కల నివారణకు జరుగుతున్న పిచికారి కార్యక్రమాన్ని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డువేణుగోపాలరావు, హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కమిటి సభ్యులు కమ్మగంటి వెంకటేశ్వరావు,తమ్మా భీమయ్య,పృథ్వీ వినోద్,యక్కల, బసవా తదితరుల పర్యవేక్షణలో ఉదయం నుండి జరుగుతుంది. ఈ కలుపు మందు పిచికారి ద్వారా పల్లేరు కాయలు, కసింద,తుమ్మా,జిల్లేడు తదితర కలుపు మొక్కలు నివారించబడతాయి అని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపిన నేపథ్యంలో ఆదివారం ఈ కార్యక్రమం చేపట్టినట్లు హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.



# సిక్స్ లైన్ హైవే పనుల్లో వ్యక్తికి తీవ్ర గాయాలు













**సీతారాంపురం పెన్ పవర్ -జూన్ 8**

సీతారాంపురం లోని పోరుమామిళ్ల ఘాట్ రోడ్డు మార్గంలో జరుగుతున్న భారత మాల ఆరు లైన్ల జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో ఆదివారం రాడ్ బెండింగ్ పనులు చేస్తున్న వెస్ట్ బెంగాల్ కు చెందిన రాజు మండేల్ అనే వ్యక్తి తీవ్ర గాయాల పాలయ్యాడు. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మద్యం మత్తులో ఉన్న రాజు మండేల్ రాడ్ బెండింగ్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు ఓ ఇనుప సువ్వ రాజు కనత భాగంలో గుచ్చుకుంది. ఇనుప రాడ్డు లోతుగా దిగడంతో రక్తస్రావం అధికమవడంతో సహచర కార్మికులు క్షతగాత్రుడిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ప్రభుత్వ లాంఛనాలతో అంకినీడు ప్రసాద్ అంత్యక్రియలు

**శివగంగలోని జమిందారుల స్మశాన వాటికలో అంత్యక్రియలు**

**అంతిమయాత్ర, అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, కొనకళ్ళ బుల్లయ్య..**

**పాడె మోసిన కొనకళ్ళ నారాయణ, బుల్లయ్య.**



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్ 08:**

చల్లపల్లి కోట జమిందారు, మాజీ మంత్రి వర్యులు స్వర్గీయ శ్రీమంతు రాజా యార్లగడ్డ శివరామ ప్రసాద్ బహద్దూర్ వారి కుమారుడు, మచిలీపట్నం మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీమంతు రాజా యార్లగడ్డ అంకినీడు ప్రసాద్ బహద్దూర్ (86) వారి అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో ఆదివారం సాయంత్రం జరిగాయి. మచిలీపట్టణం రూరల్ మండలం శివగంగలోని జమిందారుల అతిధి గృహం నుంచి వారి స్వంత స్మశాన వాటికకు ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంతిమ యాత్ర జరిగింది. అంకినీడు ప్రసాద్ అంతిమ యాత్రలో ఏపీ అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ చైర్మన్, మాజీ డిప్యూటీ స్పీకర్, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పాల్గొన్నారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ రావు, టీడీపీ బీసీ నాయకులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ళ జగన్నాధరావు (బుల్లయ్య)లు అంకినీడు ప్రసాద్ పాడెను మోశారు. అంకినీడు ప్రసాద్ తనయులు యార్లగడ్డ రామేశ్వర ప్రసాద్, యార్లగడ్డ హరీశ్వర ప్రసాద్ తమ తండ్రికి కన్నీటి వీడుకోలు పలికారు. కొనకళ్ళ కిరణ్ గణపతి, కొనకళ్ళ చైతన్య గణపతి, రాజా కుటుంబ సభ్యులు, పలువురు ప్రజలు అంతిమయాత్ర, అంత్యక్రియలలో పాల్గొన్నారు.

## చైర్మన్ మాలేపాటిని కలిసి అభినందనలు తెలుపుతున్న ప్రజలు







**కావలి పెన్ పవర్ జూన్ 8**


కావలి నియోజకవర్గం మాజీ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ అలాగే రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు భారీ సంఖ్యలో వారి గృహానికి చేరుకొని వారిని శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం చైర్మన్ మాలేపాటి మాట్లాడుతూ, నా మీద అభిమానం తో ప్రజలు రావడం సంతోషంగా ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నా మీద నమ్మకం ఉంచి నాకు ఈ పదవి బాధ్యతలు చేపట్టేందుకు చేపట్టేందుకు అవకాశం కల్పించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే నిజాయితీ,నిబద్ధత కలిగి తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎల్లవేళలా తోడుగా అందుబాటులో ఉంటానని వారు తెలిపారు.

# మహిళలను కించపరిస్తే సహించేది లేదు: టీడీపీ నేతలు

## ఎప్పటికీ దేశ రాజధాని అమరావతి

**కారంపూడి : జూన్ 8 ఆదివారం (పెన్ పవర్ న్యూస్)**

దేవతల రాజధాని అయినా అమరావతి ప్రాంత మహిళలను కించపరుస్తూ ఓ ప్రముఖ ఛానల్ లోని డిబేట్ లో మాట్లాడిన కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావు పై తక్షణమే చర్యలు తీసుకోవాలని టిడిపి నేతలు డిమాండ్ చేశారు. కారంపూడి పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో టిడిపి నేతలు కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావు పై ఆదివారం కారంపూడి ఎస్సై వాసుకు ఫిర్యాదు లేఖను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి గోళ్ల. సురేష్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రమంతా దేవాలయంగా కొలిచే.. అమరావతిపై విష ప్రచారం చేస్తే సహించేది లేదని అన్నారు. అమరావతిపై వైసీపీ పార్టీ విషం చిమ్మే విధంగా గత ఐదు సంవత్సరాలు ప్రచారం చేసిందని అన్నారు. అమరావతి రైతులు రాజధాని కోసం.. కూడు పెట్టే.. భూములను కూడా.. త్యాగం చేసిన వ్యక్తులు అమరావతి ప్రాంతవాసులని ఆయన అన్నారు. అలాంటి అమరావతి రైతులపై మహిళలపై నీచంగా మాట్లాడటం వారికి సిగ్గుచేటు అని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఇంత నీచ్యానికి దిగజారుతాడని ఏ రోజు కూడా ఊహించలేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా జగన్ మోహన్ రెడ్డి.. అమరావతి మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి నీ చెప్పు వార్తలు



ప్రచారం చేసే.. ఛానల్ ను బ్యాన్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ఎంపీపీ గాడిపత్రి రమాదేవి పూర్ణయ్య,చప్పిడి రాము,బొల్లినేడి శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు బొమ్మిన శేషగిరిరావు, కారంపూడి సర్పంచ్ సరస్వతి బాలు నాయక్, కటికల బాలకృష్ణ , తండా మస్తానీ, కాటంరెడ్డి నాగలక్ష్మి రెడ్డి, బాల వెంకటేశ్వర్లు తదితరు పాలుగోన్నారు.

# మసుల బీచ్ ఫెస్టివల్‌లో సాంప్రదాయ కళల హోరు





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,మచిలీపట్నం, జూన్, 08:**

మసుల బీచ్ ఫెస్టివల్ చివరి రోజైన ఆదివారం సాయంత్రం ప్రధాన వేదికపై సాంప్రదాయ కళల హోరులో సముద్రపు అలల హోరులో అశేష జనవాహిని ఓలలాడింది.. కూచిపూడి నృత్యానికి పుట్టినిల్లు కృష్ణాజిల్లా. కాగా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో గత నాలుగు రోజుల నుంచి మసుల బీచ్ ఫెస్టివల్ లో ఎన్నో వినోద విజ్ఞాన కార్యక్రమాలతోపాటు సాంప్రదాయ కళల ప్రదర్శన రీతులతో ప్రేక్షకులను అలరించాయి. అరుణోదయ కళాసమితి విజయవాడ వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శనలో భాగంగా "తాండవకరి", "అలిగిరి నందిత" గేయ నృత్యాలు, సంగీతానికి అనుగుణంగా కూచిపూడి నృత్యంతో కూడిన "కోలాటం" ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. చిట్టూర్పు నాంచరయ్య బృందం డప్పు ప్రదర్శన, కోలాటం ప్రదర్శనలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి.



